సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శనివారం 03, ఫిబ్రవరి 2024 పేజీలు - 8

# నల్లగొండలో ఘనంగా శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు






నల్లగొండ జిల్లా బ్యూరో

తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జన్మ దిన వేడుకలు క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హుజరైన జడ్పి చైర్మన్ బండ నరేందర్ రెడ్డి కేక్ కట్ చేసి రక్త దాన శిబిరం ప్రారంభించారు. పలువురు కార్యకర్తలు, నాయకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కిషన్ రెడ్డి, ఎంపీపీ కరీం పాషా, జడ్పిటీసీ చెట్ల వెంకటేశం, స్థానిక వార్డు కౌన్సిలర్ కవిత దయాకర్, ధర్వేశిపురం ఎల్లమ్మమ తల్లి దేవాలయం చైర్మన్ నర్సిరెడ్డి, గుత్తా అభిమానులు, ప్రజా ప్రతినిధలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త తరహాలో మత్తుకు చిత్తు అవుతున్న యువత

## జిల్లా ఎస్పీ చందనా దీప్తి



నల్లగొండ జిల్లా బ్యూరో

ఎలాంటి మెడికల్ ప్రిస్క్రిప్ లేకుండా మత్తు కోసం "స్పాస్మో ప్రొకెక్సివాస్ ప్లస్, అల్ట్రా కింగ్ టాబ్లెట్‌లు, ట్రామాడెక్స్ ఇంజెక్షన్‌లు" విక్రయిస్తున్న మెడికల్ షాప్ యజమానితో సహా ఇద్దరు యువకుల అరెస్ట్. తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా తీసుకొని మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా, తెలంగాణ రాష్ట్ర డి.జి.పి ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా, గంజాయి, మాదకద్రవ్యాల మత్తు పదార్థాల అక్రమ రవాణా పై ఉక్కుపాదం మోపి నిరంతరం నిఘాలో భాగంగా శుక్రవారం తెల్లవారుజామున, ఎలాంటి డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా స్పాస్మో ప్రాక్సివోస్ ప్లస్, అల్ట్రా కింగ్, ట్రామాడెక్స్ ఇంజక్షన్లు కలిగివున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా నిందితుడు జబీయుల్లా, ఎండీ సల్మాన్‌లు ఈ మాత్రలు ఇంజక్షన్‌లు అలవాటుగా గత 3 సంవత్సరాలుగా మత్తు అనుభూతిని పొందడానికి రోజుకు కొన్ని ఎక్కువ మోతాదులో సేవిస్తున్నారని వీరు నల్లగొండ లోని శివాజీనగర్‌లోని న్యూ హెల్త్ కేర్ ఫార్మసీ కి చెందిన తౌడోజు నరేష్ ప్రొప్రైటర్ వద్ద ఎలాంటి డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా టాబ్లెట్‌లు, ఇంజక్షన్‌లు తీసుకొని వీరు సేవిస్తున్నారని, ఎవ్వరికీ డౌట్ రాకుండా సిగరెట్ పెట్టెలో పెట్టి బయట వ్యక్తులకు ఎక్కువ ధరకు విక్రయించడం కూడా జరుగుతుందని తెలిపారు. వీరి వద్ద నుండి స్వాధీనపరుచుకున్నవి 1.స్పాస్మో ప్రాక్సివోస్ ప్లస్ టాబ్లెట్స్ 4032, 2.అల్ట్రా కింగ్ టాబ్లెట్స్ 585, 3.ట్రామాడెక్స్ ఇంజక్షన్లు, టాబ్లెట్స్ 300. అరెస్టయిన నేరస్థుల వివరాలు. ఎండి. మహమ్మద్ జబీ ఉల్లా, బి.రెహ్మాన్ బాగ్, తౌడోజు నరేష్, 3.మహ్మద్ సల్మాన్ విద్యార్థి డిగ్రీని నిలిపివేశాడు. ఎలాంటి మెడికల్ ప్రిస్క్రిప్ లేకుండా మత్తు కలిగించే ట్లాబెట్స్ ఇంజక్షన్‌లు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు. తెలంగాణ రాష్ట్ర ఆదేశాల మేరకు జిల్లాలో మాదకద్రవ్యాలు మత్తు పదార్థాలు వినియోగంపై ప్రత్యేక నిఘా ఉంచాలని అక్రమ గంజాయి రవాణాలను, ఇతర మత్తు మందుల విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు అని యువత మాదక ద్రవ్యాలు, ఇతర మత్తు పదార్థాల వినియోగానికి గురి కావద్దని, వాటిని విక్రయిస్తే లేదా వినియోగిస్తున్న వ్యక్తుల సమాచారం గురించి తెలిస్తే సంబంధిత పోలీసు స్టేషన్ గాని లేదా డయల్-100 ద్వారా తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఎలాంటి మెడికల్ ప్రిస్క్రిప్ లేకుండా మెడికల్ షాప్ యజమానులు మత్తు కలిగించే ట్లాబెట్స్, ఇంజక్షన్‌లు విక్రయిస్తే కఠిన చర్యలు పాటూ వారి యొక్క ఆస్తులను జప్తు చేస్తూ పి.డి యాక్ట్ లు న మోదు చేయబడతాయి. మాదక ద్రవ్యాల సమాచారం ఇచ్చే వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణాలో పోలీసులకు ప్రజలు సహకరించాలని, తెలంగాణ రాష్ట్రాన్ని మాదక ద్రవ్యాల రహిత తెలంగాణ గా మార్చేందుకు సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# యాదాద్రి కొండపై బస్టాండ్ ఎదురుగా మలమూత్రశాల నిర్మాణం

- యాదాద్రికి కొండకు చేరుకున్న వెంటనే కనబడే టాయిలెట్స్
- టాయిలెట్ల సమీపంలో ఆంజనేయ స్వామి ఆలయం, పుష్కరిణీ
- సుందరమైన ఆలయానికి అడ్డుగా నిలుస్తున్న టాయిలెట్స్
- ఆలయ శోభ దెబ్బతింటుందన్న నిపుణులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవాలయాని గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించి సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు స్వామి వారి దర్శన భాగ్యాన్ని కలిగిస్తు ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. ఇలాంటి ఆలయంలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించలేక పోయారు ఆలయ అధికారులు. సుదూర ప్రాంతాల నుంచి యాదాద్రి కొండపైకి చేరుకున్న భక్తులకు మొదటగా నిర్మాణంలో ఉన్న టాయిలెట్ల భావం దర్శనమిస్తుంది. కొండపైన ఒక నిర్దిష్టమైన ప్రదేశంలో ఉండాల్సిన టాయిలెట్ల భవనం ఎదురుగా నిర్మించడం పట్ల పలు విమర్శలు ఎదుర్కుంటున్నారు ఆలయ సివిల్ ఇంజనీరింగ్ అధికారులు. అతి సుందరంగా తీర్చిదిద్దిన ఆలయానికి చేరుకున్న వెంటనే మలమూత్రశాల భవనము నిరాశకు గురిచేస్తుంది. సాధారణంగా బస్టాండ్ చివరి ప్రదేశంలో మలమూత్రశాల ఉండటం గమనించ వచ్చు కాని కొండపై బస్టాండ్ ఎదురుగా మలమూత్రశాల(టాయిలెట్స్) ఏర్పాటు చేయడం సరైంది కాదు అని నిపుణుల అభిప్రాయం

మిగతా 6లో

# నిలిచిన..... రోడ్డు విస్తరణ పనులు

## రోడ్లపై దుమ్ముతో..... ఇబ్బందులు పడుతున్న ప్రజలు





నల్లగొండ జిల్లా బ్యూరో

నల్లగొండ పట్టణంలోని ప్రధాన రహదారులు విస్తరించేందుకు ఎన్నికల ముందు అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం హడావిడిగా పనులు ప్రారంభించారు. మొదట్లో పనులు వేగంగా జరిగాయి. రోడ్డు మధ్యలో డివైడర్ ను నిర్మించారు. రోడ్డు విస్తరణలో భాగంగా బిటిఎస్, గొల్లగూడ, మాన్యంచెల్క, డిఇఓ ఆఫీస్ ప్రాంతాలలో షాపులు, ఇండ్లను కూల్చి వేశారు. ఎన్నికలు ముగియగానే పనులు నిల్చి పోయాయి. డివైడర్ నిర్మాణంతో కొంత ఇబ్బందులు ఎదురైనప్పటికి నేటికి రోడ్డు పూర్తి కాకపోవడంతో వాహన దారులు, ప్రజలు దుమ్ము, ధూళితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నికల ముందు మర్రిగూడ బై పాస్ రోడ్డు ఫ్లైఓవర్ కు రూ.46 కోట్లు కేటాయించి, నిర్మాణ దశలో ఉంది. ఆర్ అండ్ బి జిల్లా కార్యాలయానికి రూ. 6 కోట్ల రూపాయలు కేటాయించిన నిర్మాణం పనులు వేగ వంతంగా జరగడంలేదు. డిఇఓ కార్యాలయం నుండి కలెక్టరేట్ వరకు 6 లేన్‌ల రోడ్డు, కలెక్టరేట్ నుండి కేశరాజుపల్లి వరకు మీడియన్ సెంట్రల్ లైటింగ్, సాగర్ జంక్షన్ నుండి కత్తాలగూడ వరకు 4 లేన్‌ల రోడ్డుకు రూ. 58 కోట్లు కేటాయించి పనులు చేపడుతున్నట్టు ప్రకటించిన ప్రస్తుతం ఆ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. గత ప్రభుత్వం ఎన్నికల ముందు హడావిడిగా ప్రారంభించిన పనులు చేపట్టి సదరు కాంట్రాక్టర్లు మధ్యలోనే రోడ్లను వదిలేశారు. గతంలో ఉన్న రోడ్లును 6 లేన్‌లుగా మారుస్తామని చెప్పి కొంత పనులు చేసి వదిలివేశారు. ప్రస్తుతం ఉన్న రోడ్డును వెడల్పు చేసి, ఉన్న లైట్ల స్థంబాలను ఊడ దీసి సెంట్రల్ లైటింగ్ వేయకపోవడంతో రహ్మత్ నగర్ కట్ట నుండి కలెక్టరేట్ వరకు రాత్రి సమయంలో చిమ్మ చీకటి ఉండడంతో పాదచారకులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎన్నికల ముందు అప్పటి పురపాలక శాఖా మంత్రి హడావిడి చేసి ప్రారంభించిన రోడ్డు పనులు, సెంట్రల్ లైటింగా పనులు అర్థాంతరంగా నిలిచిపోయాయి. కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి కాంట్రాక్టర్లకు పనులు అప్పగించగా రోడ్డుకు ఇరువైపుల చేపట్టాల్సిన డ్రైనేజి నిర్మాణం కూడా పూర్తి చేయలేదు. దీంతో పాటు విద్యుత్ టవర్లు, స్థంభాలను వేయవలసి ఉన్నప్పటికి పాత వాటినే ఉపయోగిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న విద్యుత్ స్థంబాలను తొలగించి రోడ్డు వెడల్పుచేయవలసి

మిగతా 4లో

# ప్రస్తుత బడ్జెట్ సమావేశాలలోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలి

### మహాజన సోషలిస్టు పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్



చండూర్, మేజర్‌న్యూస్ : ప్రస్తుత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలలోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి మాదిగలకు ఇచ్చిన హామీని బిజెపి పార్టీ నిలబెట్టుకోవాలని మహాజన సోషలిస్టు పార్టీ(ఎంఎస్‌పి) నల్లగొండ జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నల్లిగంటి రమేష్ మాదిగ అధ్యక్షతన శుక్రవారం చండూరు మండల ఎంఎస్‌పి నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ మాదిగలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకొని ప్రస్తుతం జరుగుతున్నటువంటి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి బిజెపి పార్టీ చిత్తశుద్ధిని చాటుకోవాలని అన్నారు. బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు కావస్తున్న ఎస్సీ వర్గీకరణ సమస్యపై పార్లమెంట్లో 9 నిమిషాలు కూడా మాట్లాడలేని పరిస్థితి, మాదిగలను మోసం చేయాలని చూస్తే మాదిగ, మాదిగ ఉపకులాలు బిజెపి పార్టీకి బుద్ధి చెప్పక తప్పదు అన్ని అన్నారు. ఇప్పటికైనా మాదిగల మీద చిత్తశుద్ధి ఉంటే వెంటనే బిజెపి పార్టీ ప్రస్తుత బడ్జెట్ సమావేశాలోనే బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింప చేయాలని డిమాండ్ చేశారు. మహాజన సోషలిస్టు పార్టీ (ఎంఎస్‌పి) చండూరు మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షునిగా.. కురుపాటి శంకర్, అధికార ప్రతినిధిగా... గుండెల శ్రవణ్, ఉపాధ్యక్షులుగా... ఆకారపు మల్లిఖార్జున్, పోలే సురేష్, ప్రధాన కార్యదర్శిగా....నల్లగంటి విజయ రామరాజు, చండూరు మండలం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## ప్రజా వ్యతిరేక బడ్జెట్



మేళ్లచెరువు, మేజర్‌న్యూస్ : కేంద్ర ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రవేశపెట్టిన వొన్ ఒన్ అకౌంట్ బీజేపే చివరి బడ్జెట్ లా ఉంది. ఇది పూర్తి ఎన్నికల ను దృష్టిలో పెట్టుకొని తయారు చేశారు. ఇది ముమ్మాటికి ప్రజావ్యతిరేక బడ్జెట్. తెలంగాణకు సరయిన కేటాయింపు లేదరు. రైతులకు గిట్టుబాటు ధర లేదు. స్వామి నాథన్ కమిటీ సిపారసులను అమలు పరచాలి. దేశంలో రైతు కనీస మద్దతు ధర చట్టం చెయాల్యాలి. రైతు ఆత్మ హత్యలను నివారించండి .ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచాలి. తెలంగాణ పట్ల వివ క్ష వీడి సరైన నిధులు ఇవ్వాలి. సిపిఐ మండల కార్యదర్శి సారెడ్డి పాపిరెడ్డి.

### టంగుటూరు గ్రామములో

## గడప గడపకు “సువార్త సేవా”కార్యక్రమము



భువనగిరి(ఆలేరు) మేజర్‌న్యూస్ : మండల పరిదిలోని టంగుటూరు గ్రామములో శుక్రవారం “గడప గడపకు “సువార్త సేవా”కార్యక్రమములకు చెందిన కరపత్రాలను దేవునికి ఘనత మహిమకారంగా జరిగినది. ఈ సందర్భంగా గ్రామములో పాతలు పాడుతు, సువార్త సేవను ప్రజలకు వినవించారు. ఈ కార్యక్రమములో ఐజిఎమ్ బైబుల్ కాలేజీ రామన్నపేట కళాశాల లెక్చరర్ విద్యార్దుల బృందంచే మరియు ఆలేరు ప్రాంత “సువార్త దండు”పాస్టర్లచే మరియు దైవసేవకులు పాల్గోని సువార్తను భోదించారు.

# పక్షోత్సవాలు



నల్లగొండ అర్బన్, మేజర్‌న్యూస్ : యాంటీ లెప్రసీ డే, పక్షోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఐఎంఏ నీలగిరి టీమ్ ఆఫ్ డాక్టర్స్ లెప్రసీ హెల్త్ సెంటర్ లో 100 ఐరన్ సిరప్స్, బాటిల్స్, పాన్-40, 200 షీట్స్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఐఎంఏ నీలగిరి అధ్యక్షులు డాక్టర్ అనితారాణి మాట్లాడుతూ యాంటీ లెప్రసీ డేను మహాత్మా గాంధీ వర్ధంతి రోజున జరుపుకుంటాము. ఈ రోజును పరిష్కరించుకొని దాదాపు ఫిబ్రవరి 13 వరకు పక్షోత్సవాలుగా పరిగణిస్తారు. సమాజంలో ఎక్కడ లెప్రసీ కి సంబంధించిన కేసులు గమనించినా తప్పకుండా జిల్లా అధికారులకు సమాచారం అందించి నల్లగొండలో లెప్రసీ రహిత నల్లగొండ గా, లెప్రసీ రహిత తెలంగాణ రాష్ట్రంగా చేయడంలో ఐఎంఏ నీలగిరి డాక్టర్లు భాగస్వాములుగా మనుషులుగానే పరిగణించి వారికి కావలసిన అవసరాలను డాక్టర్లందరం కూడా సమకూరుస్తామని చెప్పేసి అలాగే లెప్రసీ హెల్త్ సెంటర్లో ఉన్నటువంటి పేషంట్లకి అలాగే లెప్రసీ కాలనీ లో ఉన్నటువంటి పేషంట్లు కూడా తమ సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా. అనితారాణి...ప్రెసిడెంట్, డా.రమేష్....సెక్రటరీ, డా.రాజేశ్వరి....వైస్ ప్రెసిడెంట్ నీలగిరి, డా. ఎ. సిహెచ్. పుల్లారావు, పాస్ట్ టిఎస్ ఐఎంఏ వైస్ ప్రెసిడెంట్,మిస్టర్ చంద్రశేఖర్, సిస్టర్ అంబిక, సిస్టర్ సిసిలి, ఇతర సిస్టర్లు, రాము, మహేష్ పాల్గొన్నారు.

# ఆలయంలో స్వాతి నక్షత్ర పూజలు

### గుట్ట చుట్టూ గిరి ప్రదక్షిణ చేస్తున్న భక్తులు





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : నరసింహుని జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకొని శుక్రవారం యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారికి శతఘటాభిషేక పూజలు ఆలయ అర్చకులు నిర్వహించారు. స్వాతి నక్షత్రం సందర్భంగా భక్తులు యాదాద్రి కొండ చుట్టూ గిరి ప్రదక్షిణచేశారు.నరసింహుని జన్మనక్షత్రం సందర్భంగా ఆలయ ముఖ మండపంలో 108 శత కలశాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి శతకలశాలలోని జలాలకు ప్రత్యేక పూజలు చేసి పాలు,పెరుగుతో వేదమంత్రలు, మంగళ వాయిద్యాల నడుమ అర్చకులు నరసింహునికి అష్టోత్తర శత ఘటాభిషేకం నిర్వహించారు. ఆలయంలో సుమారు ఉత్సవం సుమారు రెండు గంటలు పాటు కొనసాగింది. వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారికి పాంచరాత్ర ఆగమశాస్త్ర ప్రకారం ప్రత్యేక పూజలు అర్చకులు, వేద పండితులు నిర్వహించారు.స్వామి వారి అష్టోత్తర శతఘటాభిషేకం పూజలో ఏఈఓ రఘు, సూపర్డెంట్ సురేందర్ రెడ్డి, ఆలయ ఇన్చార్జి డంగు శ్రవణ్, సిబ్బంది, భక్తులు, పాల్గొన్నారు. శుక్రవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా. 21,73,256.

# నూతన సీఐ సురేష్ కుమార్‌ను సన్మానించిన పల్లగొర్ల మోదీరాందేవ్



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణ నూతన సీఐగా పదవి భాధ్యతలను తీసుకున్న సీఐ సురేష్ కుమార్‌ను బీసీ విద్యార్ధి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాటలాడుతు ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని,త్వరలో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా రాజకీయ ఒత్తిడిలకు గురైతున్న సందర్భంగా పట్టణంలో పోలీష్ పికెట్ ఏర్పాటు చేయాలని,మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ,అందరికి న్యాయం జరగాలని కోరారు. ఈ కార్యక్రమములో ప్రదాన కార్యదర్శి రవి కుమార్,మహేష్,లింగస్వామి,ఆశోక్ తదితరులు పాల్గోన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన ఉప సర్పంచ్ పల్లె ప్రవీణ్ గౌడ్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : రఘునాథపురం గ్రామంలో ఇటీవలే మరణించిన బత్తేం నర్సమ్మ కుటుంబానికి శుక్రవారం 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్ కుమార్ గౌడ్ అనంతరం మాట్లాడుతూ మరణించిన పేద కుటుంబానికి అండగా ఆర్థికంగా తనవంతు సహాయం చేసి, మనోధైర్యం చెప్పడం జరిగిందని, వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గొర్రింకల శంకరయ్య. పిట్టల సాయిలు, బత్తేం బాలరాజు, బత్తేం సిద్ది రాములు, మిరల అంజయ్య, బత్తేం కనకరాజు బత్తేం నర్సింలు, బోయని ఆంజనేయులు, నాగరాజు, ఉపేందర్, కిరణ్. అశోక్. రాజ్ కుమార్, ఉమెష్ తదితరులు పాల్గొన్నారు.

# సన్నాహక సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని బి.ఆర్.ఎస్ పార్టీ కార్యలయంలో పట్టభద్రుల ఓటర్ నమోదు కోరుకు ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డితో కలిసి పాల్గొన్న బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, ఆలేరు పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్, మూటకొండూర్ మండల అధ్యక్షులు బొట్ల యాదగిరి, పాపట్ల నరహరి, వివిధ మండలాల విద్యార్థి, యువజన విభాగాల నాయకులు, సోషల్ మీడియా నాయకులు తదితరలు పాల్గొన్నారు.



సూర్య



# స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలి

## కునూరు శ్రీనివాస్

## బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : రాజ్యాంగంలో 73వ ఆర్టికల్ ప్రకారం ప్రతి ఐదు సంవత్సరాలకు పదవి కాలం ముగియగానే వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కునూరు శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆయన పత్రిక ప్రకటనలో తెలిపారు. ఎన్నికలు వెంటనే నిర్వహించకపోతే ఇప్పటికే గ్రామాలలో సమస్యలు నెలకొన్నాయని వచ్చేది వేసవి కాలం కాబట్టి సాగు త్రాగునీ రుకు ప్రజలు ఇబ్బందులు ఎదు ర్కొంటారని ఎన్నికలు నిర్వహిం చడం ద్వారా సర్పంచులు అందు బాటులో ఉంటారని, తద్వారా ప్రజల సమస్యలు పరిష్కరించే అవకాశం ఉంటుం దని ఆయన అన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు ఉండడం ద్వారా ప్రభుత్వం ప్రవేశ పెట్టనున్న ఆరు గ్యారెంటీ క్షేమ పథకాలు అమలుకు వీలుగా ఉంటుందని.ఆయన అన్నారు. గ్రామపంచాయతీలు అంటేనే రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన శాసనాలు వివిధ కార్యక్రమాలు అమలుపరచడానికి వారదులుగా ఉంటాయని, అదేవిధంగా స్థానికసంస్థలో జనాభా లెక్కల ప్రకారం బీసీలకు 34% రిజర్వేషన్లు కల్పించి వెంటనే ఎన్నికలు నిర్వహించాలని, కునూరు శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

# మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే రాజన్నకు మంత్రి పదవి ఇవ్వాలి

## నాంపల్లి మండల సమైక్య అధ్యక్షురాలు ఇందిర

## - మునుగోడు నియోజకవర్గంలో బెల్ట్ షాపులు బందు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న మహిళలు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే రాజన్నకు మంత్రి పదవి ఇవ్వాలి అని నాంపల్లి మండల సమైక్య అధ్యక్షురాలు ఇందిర అన్నారు. శుక్రవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో రాజన్న మాటతో బెల్ట్ షాపులు బందు ఆయన సందర్భంగా స్వచ్ఛందంగా మా మహిళా సంఘాలు రాజన్నకు శాలువాతో సన్మానం చేసినారు. అనంతరం వారు మీడియాతో మాట్లా డుతూ స్వాతంత్రం వచ్చిన కానుంచి మునుగోడు నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నది అన్నారు. ప్రజలు అభివృద్ధి కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. మునుగోడు ఎమ్మెల్యేగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గెలుపుతో బెల్ట్ షాపులు బందు చేసిన గ్రామ పంచాయతీలకు 5 లక్షల రూపా యలు గ్రామ అభివృద్ధికి ఖర్చు పెడతానని మాట ఇచ్చారన్నారు. రాజన్న మాటకు మునుగోడు నియోజకవర్గం లో బెల్ట్ షాపులు బందు చేయడం పట్ల మహిళలు సంతోషిస్తున్నారన్నారు. ఎంతో కష్టపడి సంపాదించిన సంపాదన వివిధ కుటుంబా లకు చెందిన వారు బెల్ట్ షాపులకు ఖర్చు పెట్టడం ద్వారా ఆర్థికంగా ఎంతో చితికి పోతున్నారని అవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మునుగోడు మండల సమాఖ్య అధ్యక్షురాలు సుమలత, చండూరు మండల సమాఖ్య అధ్యక్షురాలు రుక్మిణి, బిరుదొజు యాదమ్మ, భవాని, వసుంధర, కావేరి,శయెద, వెంకటమ్మ, గీత, సౌందర్య, సంతోష, నరసమ్మ, బుచ్చపమ్మ, దీప, వసుమతి, శోభ పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల సేవలు మరువలేనివి

## - ఎంపీపీ కర్నాటి స్వామీ యాదవ్

## - 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సర్పంచులుకు ఘన సన్మానం

## - అధికారులు, సర్పంచులు సమన్వయంతో గ్రామాలు అభివృద్ధి

## - మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచుల ఆత్మీయ సమ్మేళనం





మునుగోడు, మేజర్‌న్యూస్ : గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల సేవలు మరువలేనివి అని ఎంపీపీ కర్నాటి స్వామీ యాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఐదు సంవత్సరాల పదవీ కాలాన్ని పూర్తి చేసుకున్న 27 గ్రామాల సర్పంచులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కర్నాటి స్వామీ యాదవ్ మాట్లాడుతూ అధికారులు, సర్పంచులు సమ న్వయంతో పని చేసి గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లారన్నారు. ప్రతి గ్రామంలో పల్లె పకృతితో ఆహ్లాద వాతావరణాన్ని సృష్టిం చారన్నారు. గ్రామంలో ఎటు చూసినా పచ్చని చెట్లతో కళకళలాడుతున్నాయన్నా రు. ప్రతి గ్రామంలో అభివృద్ధి విషయంలో పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు చేసిన సేవలు అభినందనీయం అన్నారు. మండల అధికారులు సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేసి జిల్లా స్థాయిలో, రాష్ట్రస్థాయిలో మండలానికి అవార్డులు వచ్చాయన్నారు. దేశానికి పట్టుకొమ్మలు పల్లెలు అయితే పల్లెల్లో ప్రథమ పౌరుడుగా సర్పంచులు పార్టీలకు అతీతంగా చేసిన సేవలు మరు వలేని అన్నారు. అనంతరం మండలంలోని 27 గ్రామాల సర్పంచులను మండల అధికారులతో కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించి ఫోటోతో కూడిన షీల్డ్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎం.నరేందర్, మండల అభివృ ద్ధి అధికారి ఆర్.భాస్కర్, డిప్యూటీ తహసిల్దారు నేలపట్ల నరేష్, మండల పంచాయ తీ అధికారి కుంభం సుమలత రెడ్డి, స్థానిక ఎస్సై చందా వెంకటేశ్వర్లు మండల పరిషత్ సూపర్ కార్యాలయ సూపరింటెండెంట్ విజయభాస్కర్, సీనియర్ అసిస్టెం ట్ వెంకటరమ ణారెడ్డి, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# రామన్నపేటలో పులి సంచారం



రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామన్నపేట పట్టణంలోని చిట్యాల నుంచి బీబీనగర్ వైపుకు వెళుతున్న గూడ్స్ రైలు గార్డ్ గమనించి స్థానిక స్టేషన్ మాస్టర్‌కు సిబ్బంది జాగ్రత్తగా ఉండమని చెప్పండి అని సమాచారం ఇచ్చినట్లు ఆయన తెలిపారు. పులి చిట్యాల-రామన్నపేట రైల్వే ట్రాక్ నెంబర్ 45.0 పై పెద్ద పులి పట్టాలు దాటి కోమ్మాయిగుడం వైపు వెళ్ళిపోయిందని, రైల్వే సిబ్బంది తెలిపారు. విషయం తెలుసుకున్న, రామన్నపేట సిఐ వేంకటేశ్వర్లు, చౌటుప్పల్ ఫారెస్ట్ అధికారులు పులి సంచరించిన స్థలాన్ని పరిశీలించారు. చుట్టూ ప్రక్కల ఉన్న వ్యవసాయ బావి రైతులు అప్రమత్తంగా ఉండాలని,సిఐ వేంకటేశ్వర్లు అన్నారు.పులి సంచారం వార్త ప్రచారం కావడంతో కోమ్మాయి గుడం ప్రజలు రైతులు ఆందోళనలో ఉన్నారు.

# జర్నలిస్టు కుటుంబాన్ని పరామర్శించిన మండల ప్రెస్ క్లబ్ సభ్యులు



గుండాల, మేజర్‌న్యూస్ః మన తెలంగాణ గుండాల మండల పరిధిలో ని శ్రీరాంపురం గ్రామానికి చెందిన ప్రముఖ పత్రిక రిపోర్టర్ ప్రభాకర్ రెడ్డి, మాధవరెడ్డి కుటంబ సభ్యులను మండల ప్రెస్ క్లబ్ సభ్యులు ఆయన తండ్రి రాజిరెడ్డి ప్రముఖ మండల రాజకీయ నాయకుడు మండల నాయకుడు రాజిరెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా మండల ప్రస్తుత సభ్యులు సీతారాంపురం గ్రామంలో సీనియర్ పాత్రికేయులు పురుగుల మల్లేష్, ఆవుల సురేందర్, బజ్జూరి నాగరాజు, ఉస్మాన్, ఆవుల సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడి జన్మదిన వేడుకకు హాజరైన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షుడు పెలిమెల్లి శ్రీధర్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య స్వయంగా హాజరై శ్రీధర్ గౌడ్ చేత కేక్ కట్ చేయించడం విశేషం. శ్రీధర్ గౌడ్ గతంలో సుదీర్ఘ కాలం పాటు కాంగ్రెస్ కొనసాగారు. ఈ సమయంలోనే అయిలయ్య, శ్రీధర్ గౌడ్ స్నేహితులుగా ఉన్నారు. అనంతరం ఏర్పడిన రాజకీయ సమీకరణాల దృష్ట్యా శ్రీధర్ గౌడ్ బీఆర్ఎస్ లో చేరగా, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆలేరు ఎమ్మెల్యేగా గెలుపు పొంది ప్రభుత్వ విప్ గా కొనసాగుతున్న అయిలయ్య. శుక్రవారం శ్రీధర్ గౌడ్ జన్మదిన విషయం తెలుసుకొని స్వయంగా వేడుక స్థలానికి చేరుకున్నారు. రాజకీయాలకు తావు లేకుండా ఆత్మీయ ఆలింగనం చేసుకొని అయిలయ్య మనసారా శ్రీధర్ గౌడ్ ను ఆశీర్వదించారు. పదవులు, హోదాలతో సంబంధం లేకుండా స్నేహ బంధానికి అయిలయ్య ఇచ్చిన మర్యాదను చూసి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



సూర్య



# మాజీ మంత్రి హరీష్‌రావును సన్మానించిన జిట్టా బాలకృష్ణారెడ్డి



భువనగిరి మేజర్‌న్యూస్ః శుక్రవారం భువనగిరి నియోజక వర్గ విస్తృత స్థాయి సమావేశానికి బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు విచ్చేసి,తెలంగాణ ఉద్యమ నాయకులు జిట్టా బాలకృష్ణారెడ్డి నివాసంనకు వచ్చిన సందర్భంగా జిట్టా బాలకృష్ణారెడ్డి హరీష్‌రావును శాలువాతో ఘనంగా సన్మానించారు.అదేవిదంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవి చంద్ర ,భువనగిరి మాజీ మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి,ఎస్సీ కమీషన్ మాజీ చైర్మన్ ఏర్రోళ్ల శ్రీనివాస్‌పు కూడ ఘనంగా సన్మానపించుకున్నారు.

# పట్టభద్రులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

## పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఎ సిరాజ్ ఖాన్



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కు కోసం డిగ్రీ పూర్తి చేసుకున్న అభ్యర్థులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఎ సిరాజ్ ఖాన్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఊట్కూరు వేమన్ రెడ్డి కోరినారు. మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గంలో సుమారుగా 21 వేల పట్టభద్రుల ఓట్లు ఉన్నాయని ఇప్పటివరకు కేవలం 6000 పైచిలుకు ఓట్లు మాత్రమే దరఖాస్తు చేసుకోవడం జరిగిందని చదువుకొని డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు ఆలోచించి తప్పనిసరిగా ఓటు హక్కును నమోదు చేయించుకోవాలని అన్నారు. ఈనెల 6వ తేదీ చివరి తేదీ కావడంతో గతంలో దరఖాస్తు చేసుకున్న వారు కూడా మళ్లీ నూతనంగా దరఖాస్తు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రతి ఒక్కరిని కోరుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాయిని ప్రభాకర్ రెడ్డి, వసుకుల బక్కలయ్య, బూడిద మల్లేష్ యాదవ్, స్వామి నందీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి



కొండమల్లేపల్లి, మేజర్ న్యూస్ : ఇంటర్ ఆర్టికల్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసి పకడ్బందీగా, ప్రశాంతంగా నిర్వ హించాలని హైపవర్ కమిటీ సభ్యులు బి.ధర్మాజు, ఎస్.శ్రీనివాసులు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఇంటర్ కళాశాలలు శ్రీక్రాంతి జూనియర్ కళాశాల, ఎస్టీ గురుకుల కళాశాలల్లో నిర్వహిస్తున్న ప్రయోగ పరీక్షా కేంద్రాలను కమిటీ సభ్యులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థం తగిన అన్ని రకాల వసతులు కల్పించాలని సూచించారు. వారితోపాటు డీఈఓ మర్రి పెంటయ్య, అంజిరెడ్డి, మధుసూధన్ రెడ్డి, ఏవో యర్రమాద గోవర్ధన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

## సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకుంటున్న కార్మిక, కర్షక ప్రజావ్యతిరేక విధానం నివసిస్తూ ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మె చేపడుతున్నందున ఈ సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య కోరినారు. శుక్రవారం కొండమల్లేపల్లి మండలంలో సమ్మె నోటీసు మిల్లర్స్, కంపెనీల యజమానులకు సమ్మె నోటీసు అందజేసినారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాల కాలంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కార్మిక ప్రజావ్యతిరేక విధాన అవలంబించారని ఆరోపించారు. బీజేపీ అధికారంలోకి వస్తే దేశంలో సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలను భర్తీ చేస్తామని సిసి బ్యాంకులో దాచుకున్న నల్ల డబ్బులు బయటికి తీసి భారత దేశంలోని ప్రతి కుటుంబానికి 15 లక్షల రూపాయలు అకౌంట్ లో జమ చేస్తామని ప్రపంచంలోనే భారతదేశాన్ని అభివృద్ధిలో అగ్ర భాగాన నిలబెడతానని ఆశబలికారని ఆరోపించారు.కార్మికులు అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోర్టులను తెచ్చారని కనీస వేతనాలు నిర్ణయించే నిర్ణయానికి స్వస్తి పలికారని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలు గాని, ప్రైవేటు రంగ సంస్థలు గాని పని చేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమ్మె నోటీసు అందజేసిన వారిలో అమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు రామావత్ జోహార్ లాల్ రాము, సిక్రు, ఆర్.రాందాస్, ఆర్ శంకర్, బిచ్చ నాయక్, పకీర,ఆర్ బాల, ఆరు హేము, ఆర్ సుక్యనాయక్, బోడ తదితరులు ఉన్నారు.

# గాంధీభవన్లో ఎంపీ అభ్యర్థుల అప్లికేషన్ ఫామ్ అందచేత



హాలియా, మేజర్‌న్యూస్ : నల్లగొండ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కోసం గాంధీ భవన్ లో రఘువీర్ తరపున ఎమ్మెల్యే కుందూరు జయవీర్ అందజేయడం జరిగినది. నల్లగొండ పార్లమెంట్ స్థానం నుండి ఎంపీ అభ్యర్థిత్వం కోసం కుందూరు రఘువీర్ తరుపున గాంధీభవన్‌లో అప్లికేషన్ ఫామ్‌ను అందజేస్తున్న నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్, సైదయ్యబాబు, గడ్డంపల్లి వినయ్ రెడ్డి పాల్గొన్నారు.

# ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి : బర్రెలక్క

శాలిగౌరారం, మేజర్‌న్యూస్ః గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని బర్రెలక్క, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్ అన్నారు. శాలిగౌరారం మండల కేంద్రం లో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వడ్లకొండ పరమేష్ గౌడ్ జన్మదినం సందర్భంగా హైదరాబాద్ కేబికే మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ను బర్రెలక్క ప్రారంభించారు. ఈ బిభిరం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న బర్రెలక్క గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలు పట్టణ ప్రాంతాలకు వెళ్లలేక పోతున్నారని అటువంటి వారికి స్వచ్ఛంద సంస్థల వారు ఇటువంటి శిభిరాలు ఏర్పాటు చేయడడం



అభినందనీయమన్నారు. అనంతరం రోగులకు ఆరోగ్య పరీక్షలు చేసి మందులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జమ్ము నగేష్, మండల పార్టీ అధ్యక్షులు సమరం రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మహేందర్ రెడ్డి, చిత్తలూరి జీడికల్లు పాల్గొన్నారు.

# దేవపాలకు సన్మానం



చిట్యాల, మేజర్‌న్యూస్ : విద్యాభివృద్ధికి ప్రభుత్వ ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో పని పనిచేయాలని చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం డి.స్వామి అన్నారు. మండలంలోని ఉరుమడ్ల జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎంగా పనిచేసి బదిలీ పై వెళ్ళిన దేవపాలకు పాఠశాల ఆవరణలో శుక్రవారం ఏర్పాటు చేసిన వీడ్కోలు సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఉరుమడ్ల గ్రామంలో విద్యార్థులకు హెచ్ఎంగా దేవపాల అందించిన సేవలను పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్ళిన హెచ్ఎం దేవపాలను ఉపాధ్యాయులు, విద్యార్థులు శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లతీఫ్, నాగయ్య, నజీరున్నిస, మహేశ్వరీ, క్రిష్ణ, శ్రీనువాస్, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం క్రిష్ణమూర్తి, ఉపాధ్యాయులు యాదయ్య, రామూర్తి పాల్గొన్నారు.

# నిలిచిన... రోడ్డు విస్తరణ పనులు

(మొదటిపేజీ తరువాయి)

ఉండగా అవి ఏమీ పట్టించుకోకుండా, రోడ్డు మధ్యలో డివైడర్ ను కొంత ఏర్పాటు చేసి స్థంభాలు వేయలేదు. నిత్యము వందలాది మంది వాహనదారులు, పాదచారకులు వెళుతున్న సమయంలో చీకటిగా ఉండడంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్లను వెడల్పు చేసిన తరువాత డివైడర్ ను నిర్మించి, సెట్రల్ లైట్ ఏర్పాటు చేస్తే ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉండేది. బిటిఎస్, గొల్లగూడ ప్రాంతాలలో పాత రోడ్డును తొలగించి కొత్తగా కంకర వేసి వదిలేశారు. దీంతో రోడ్డు పై గుంత లేర్పడి కంకర రోడ్డు పై వాహ నాలు వెళ్లే సమయంలో పెద్ద ఎత్తున దుమ్ము,ధూళి లేవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు కిరువైపుల డ్రైనేజీ నిర్మాణం కూడా చేపట్టకుండా మధ్యలో వదిలేశారు. అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టణంలో రోడ్లు, సెట్రల్ లైటింగ్, డ్రైనేజీ నిర్మాణం పూర్తి అయితే ఇలా ఉంటుందంటూ అధికారులు గ్రాఫిక్స్ ను ప్రగతి నివేదిక పేరుతో విడుదల చేశారు. ప్రారంభంలో పనుల్లో వేగం చేసి ప్రజలు కూడా రోడ్లు పనులు పూర్తి అవుతాయని భావించారు. కానీ ఎన్నికలు పూర్తి అయిన తర్వాత ప్రభుత్వం మారగానే పనులన్ని నిలిచిపోయాయి. తమకు బిల్లులు రావాల్సి ఉందంటూ కాంట్రాక్టర్లు పనులు నిలిపివేశారు.జిల్లాకు చెందిన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రోడ్లు భవనాల శాఖా మంత్రిగ ఉన్నందున పట్టణంలో చేపట్టిన 6 లేన్‌ల రోడ్లు, సెంట్రల్ లైటింగ్, డ్రైనేజి నిర్మాణం వెంటనే ప్రారం భించి పనులు పూర్తి చేయాలని మంత్రి కోమటిరెడ్డికి పట్టణ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# స్పెషలాఫీసర్లకు అవగాహన

## ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య



కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : గ్రామాల్లో సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడంతో స్పెషలాఫీసర్లు, కార్యదర్శులకు శుక్రవారం అవగాహన కల్పించారు. మండల పరిషత్ కార్యాలయం లో జరిగిన అవగాహన సదస్సులో ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య, ఇన్‌చార్జీ ఎంపీడీఓ రామచంద్రరావు మాట్లాడారు. విలువైన సూచనలందజేశారు. ఎంపీపీ మల్లెల రాణి, ఎంపీడీఓ రామచంద్రరావు, ఎంపీఓ పాండురంగ యాదవ్, అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా గుత్తా జన్మదిన వేడుకలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా నాయకులు కుంభం శ్రీశైలం గౌడ్ కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మధు, ఇంద్రకంటి మహేష్ తదితరులు ఉన్నారు.

**కనగల్ :** రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను



మండల టిఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు. అంతకుముందు ధర్వేశిపురం స్టేజి వద్ద గల శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిచారు. అర్చన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ కరీం పాషా, జడ్పిటిసి చెట్ల వెంకటేశం గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ వంగాల సహదేవరెడ్డి, దోటి శ్రీనివాస్, నాయకులు జొన్నల గడ్డల శేఖర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, ఎర్రబెల్లి నర్సిరెడ్డి, ఊరెసి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**చిట్యాల :** చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన రాష్ట్ర శాసనమండలి



చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను చిట్యాలలో శుక్రవారం ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ కనకదుర్గ ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, బీఆర్ఎస్ నాయకుడు గుత్తా అమిత్ రెడ్డితో కలిసి బర్త్ డే కేక్‌ను కట్ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. గుత్తా యువసేనా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చిట్యాల ఏఎంసీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెండె సైదులు, మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధానకార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి, చిట్యాల పట్టణ పార్టీ అధ్యక్షుడు పోన్నం లక్ష్మయ్యగౌడ్, నాయకులు కర్నాటి ఉప్పల్ రేడ్డి. రాచకొండ క్రిష్టయ్య, పల్లపు బుద్ధుడు, తేరటుపల్లి హన్మంతు, శీలా సత్యనారాయణ, రంగా వెంకన్న, మర్ల రాంరెడ్డి, దాసరి నరసింహ, కలగుంట్ల రవి, పోలేపల్లి సత్యనారాయణ, కుక్కల బిక్షం, చిన్నపాక నాగరాజు పాల్గొన్నారు.

# వికలాంగురాలి పై కానిస్టేబుల్ అసభ్య ప్రవర్తనపై నిరసిస్తూ ధర్నా

గరిడేపల్లి, మేజర్‌న్యూస్ ః జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రిగ పాల్గొని నిరసన కార్యక్రమానికి వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ గరిడేపల్లి ప్రధాన రహదారిపై నూతన రీతిలో నిరసన వ్యక్తం చేస్తూ ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలపై రోజు రోజుకు అత్యాచారాలు దాడులు పెరుతున్నాయని మాటలు రాని మానసిక వికలాంగురాలిపై జరుగుతున్న అత్యాచారాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టం తీసుకురావాలని



వికలాంగుల రక్షణ కోసం 2016 దేశంలో రాష్ట్రంలో సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కుర్ర గోపి కొల్లూరు ఏదైనా నల్లగొండ జిల్లా కమిటీ ప్రత్యేక ఆహ్వానితులు గూగుల్ శేఖర్ రెడ్డి, మున్నా, మధు, మండల మహిళా అధ్యక్షురాలు నాగమణి, సంఘం యువజన విభాగం గుంటి శివకుమార్, గంగయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వము ఉపాధి, శిక్షణ శాఖ

## జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం నల్లగొండ

నల్లగొండ, మేజర్‌న్యూస్ ః తెలంగాణ ప్రభుత్వం,కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ కింద రిజిస్టర్డ్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ టోమ్‌కమ్ (తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్) జపాన్ దేశంలో హాస్పిటాలిటీ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎన్. పద్మ తెలిపారు. పైన పేర్కొన్న విధంగా ఉద్యోగి మేనేజ్మెంట్ లో డిప్లొమా లేదా డిగ్రీ కలిగి ఉండాలి లేదా హోటల్ పరిశ్రమలో ఎఫ్ అండ్ కిచెన్ లో అనుభవం కలిగి ఉండాలి, వయస్సు 22 నుండి 27 సంవత్సరాల మధ్య ఉండాలి. జీతం 1 లక్ష నుండి 1.5 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ 5 ఫిబ్రవరి 2024, సోమవారం ఉదయం 10.00 గంటలకు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్, హైదరాబాదులో నిర్వహించబడుతుంది. ఎంపిక చేయబడిన అభ్యర్థులకు జపనీస్ బాషపై రెసిడెన్సియల్ శిక్షణ, జపాన్ లో పని చేయడానికి అవసరమైన అదనపు వృత్తి పరమైన నైపుణ్యాలు అందించబడుతాయి. నమోదు చేసుకోవడానికి టోమ్‌కమ్ హెఆర్ మేనేజర్ 8125251408 ని సంప్రదించండి లేదా మీ రెజ్యూమ్ ని hrm-tomcom-left@telangana.gov.in కి మెయిల్ చేయగలరని తెలిపారు.

# పి.డి.ఎస్ బియ్యం బహిరంగ మార్కెట్‌లో విక్రయిస్తే కఠిన చర్యలు

## అదనపు కలెక్టర్(రెవెన్యూ) జె.శ్రీనివాస్

*నల్లగొండ జిల్లా బ్యూరో*

ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు పంపిణీ చేసే బియ్యం బహిరంగ మార్కెట్ లో విక్రయించిన, ఎవరరైనా కొన్నా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్(రెవెన్యూ) జె.శ్రీనివాస్ హెచ్చరించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో పౌర సరఫరాల శాఖ డి.టి.లు, గోదాం ఇంచార్జిలు, చౌక ధర దుకాణాలు డీలర్లు ప్రతినిధులతో సమావేశం నిర్వహించి వివిధ అంశాలపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రేషన్ షాప్ ముందు ప్రభుత్వ చౌక ధరల దుకాణం బోర్డ్ కలిగి ఉండాలని అన్నారు. ప్రతి రేషన్ డీలరు, సమయ పాలన పాటించాలని, రేషన్ షాపును తెరిచి వుంచి రేషన్ బియ్యం సకాలములో రషన్ కార్డుదారులకు పంపిణీ చేయాలని ఆదేశించారు. రేషన్ షాపు డీలర్‌లు అందరూ అథరైజేషన్ రెన్యువల్ చేసుకోవాలని అన్నారు. ఎం.ఎల్.ఎస్ పాయింట్ ఇంచార్జిలు ప్రతి నెల 10 వ తేదీలోగా రేషన్ బియ్యం రేషన్ షాపుకలు చేనుకునేలా చూడాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో మొత్తం 13,93,630 యూనిట్‌లు, ఇ-కెవైసీ చేయవలసి ఉండగా ఇప్పటి వరకు 9,93,698 (69.51%) ఇ-కెవైసీ పూర్తి చేసినట్లు, ఇంకా 4,24,932 ఇ-కెవైసీ చేయాల్సి ఉందని, ప్రతి డీలర్ ఇ-కెవైసీ కి వేలిముద్రలు తీసుకొని ఈ నెలాఖరు లోగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశం లో జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల సంస్థ డి.యం. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలి

## రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్ డిమాండ్

నేరేడుచర్ల రూరల్ మేజర్‌న్యూస్ః లోక్ సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో కనీస మద్దతు ధరలను పెంచుతూ వస్తున్నామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పడం వల్ల రైతులకు ఒరిగిందేమీ లేదని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్ విమర్శించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మద్దతు ధర పెంచుతామని ప్రకటించడం తగదని, అందకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. గత రెండు లోక్ సభ ఎన్నికలలో బిజెపి ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ సిఫారసు అమలు చేస్తామని, అనేక బహిరంగ సభలో మోడీ బహిరంగంగా ప్రకటించారని అన్నారు. మోడీ ప్రభుత్వం దొంగ చాటుగా కోర్టులో కేసు వేయించి స్వామినాథన్ కమిషన్ సిఫారసు అను అమలు చేయలేదని విమర్శించారు. దేశంలో రైతుల ఆత్మహత్యలు కొనసాగుతునే ఉన్నాయని తెలిపారు. సమావేశంలో తెలంగాణ




రాష్ట్ర రైతుకౌలుదారుల సంఘం ప్రధాన కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు కత్తి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిరాశపరచిన బడ్జెట్

## టీజీయూఎస్ జిల్లా అధ్యక్షుడు బాణోతు రామానాయక్

కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : కేంద్ర బడ్జెట్ ఉద్యోగులను నిరాశపరచిందని టీజీయూఎస్ జిల్లా అధ్యక్షుడు బాణోతు రామానాయక్ అన్నారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారికి ప్రోత్సాహకాలు లేకపోవడంతో అసంతృప్తితో ఉన్నారన్నారు. మధ్య తరగతి ప్రజల్లో కొనుగోలు కొనుగోలు శక్తిని పెంచేందుకు ఆదాయపు పన్ను పరిమితి పెంచాలన్నారు.

# 17వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

## కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ దాదావలి కౌన్సిలర్ బత్తినేని హనుమంతరావు

కోదాడ, మేజర్‌న్యూస్ : 17వ వార్డులలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ దాదావలి, కౌన్సిలర్ బత్తినేని హనుమంతరావు పాల్గొని మాట్లాడుతూ ఎంపీ నిధులతో రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు వివరించారు. మంత్రి ఉత్తమ్‌కు ధన్యవాదాలు తెలిపారు. వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# భక్తుల కోర్కెలు తీర్చే కొంగు బంగారం

## జాతరకు ముస్తాబైన సమ్మక్క - సారక్క దేవాలయం

2ఫిబ్రవరి కోదాడ7, 8

కోదాడ, మేజర్‌న్యూస్ : భక్తుల కోర్కెలు తీర్చే కొంగు బంగారం, వన దేవతలు తొగర్రాయి సమ్మక్క - సారక్క దేవాలయం జాతరకు ముస్తాబవుతోంది. ఈ నెల 4న గద్దెల వద్ద జాతర ప్రారంభం, 5న ఊరేగింపు, 6న అమ్మవారికి ఒడిబియ్యం చెల్లింపు, అన్నదానం ఉంటుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పూజారి గవిని సైదమ్మ కోరారు.

# పంచాయితీలకు స్పెషల్ ఆఫీసర్లుగా నియామకం

చిలుకూరు, మేజర్‌న్యూస్ ః జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని 17 గ్రామపంచాయితీలకు గాను 9 మంది స్పెషల్ ఆఫీసర్ల నియామకం చేయడం జరిగిందని మండల ఎంపీడీవో ఈదయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయితీలకు స్పెషల్ ఆఫీసర్లుగా నియామకం జరిగిన సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆచార్యగూడె, చెన్నారి గూడెం గ్రామాలకు గ్రిడ్ ఎ.ఇ సిద్దార్థ ఆర్లగూడె, రామచంద్ర నగర్ గ్రామాలకు అగ్రికల్చర్ ఏవో శ్రీధర్. బేతవోలు, పోలేని గూడెం గ్రామాలకు డిప్యూటీ తహసిల్దార్ కరుణ శ్రీ చిలుకూరు, సీతారాంపురం గ్రామాలకు ఎంపీడీవో ఈదయ్య, దూదియ తండా, జానిక నగర్ తండాలకు ఇరిగేషన్ ఎ ఈ. మానస. జెర్రిపోతుల గూడెం, కొమ్ముబండ తంగాల కు పంచాయితీ రాజ్ ఎ ఈ లక్ష్మారెడ్డి, కొండాపురం, మాధవగూడెం గ్రామాలకు పంచాయితీ రాజ్ యంపిఓ ఇబ్రహీం,శీతల తండా, నారాయణపురం గ్రామాలని రూరల్ వాటర్ సప్లై ఎఈ నాగరాజు, రామాపురం గ్రామానికి వెటర్నరీ డాక్టర్ శ్రీనివాస్ లను నియామకం చేయడం జరిగింది.

సూర్య



### మహాత్మాగాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం లక్ష్యాన్ని నిజం చేయడంలో

# సర్పంచ్‌ల కృషి ఎనలేనిది

### సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు కృతజ్ఞతాభివందనాలు

### - కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి చింతపల్లి జడ్పీటిసి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం లక్ష్యాన్ని నిజం చేయడంలో సర్పంచ్‌ల కృషి ఎనలేనిదని నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ చింతపల్లి జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి అన్నారు. గత ఐదు సంవత్సరాలుగా గ్రామాల అభివృద్ధి, ప్రజలకు సేవ చేసిన సర్పంచ్‌లకు, పాలకవర్గ సభ్యులకు కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో గత బిఅర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం అత్యధిక నిధులు కేటాయించినది ఆమె తెలిపారు.కేంద్ర ప్రభుత్వం దేశంలో ప్రకటించిన ఉత్తమ గ్రామ పంచాయితీ అవార్డులలో తెలంగాణ రాష్ట్రం నుండి అత్యధికంగా ఎంపిక అయినవి అంటే సర్పంచ్‌ల కృషి, పట్టుదల సమర్థవంతమైన పాలనా దీనికి కారణమని ఆమె అన్నారు.కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ గ్రామాల్లో నర్సరీలు, పల్లె ప్రకృతివనాలు,వైకుంఠదామలు నెలకొల్పడంలో,దేశానికి ఆదర్శంగా నిలిపిన కృషిలో సర్పంచ్ ల పాత్ర ఎనలేనిది ఆమె పేర్కొన్నారు.ప్రస్తుతం పదవి కాలం ముగిసిన,మీ పదవికి మాత్రమే విరమణ,ప్రజాసేవకు కాదని ముందు ముందు ఉన్నత పదవులు అవరోధించాలని కోరుకుంటున్నాని ఆమె అన్నారు.

# భాజపా ఎస్టీ మోర్చా అధ్యక్షునిగా డాక్టర్ కళ్యాణ్ నాయక్

### ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న చింతపల్లి భాజపా నాయకులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ బిజెపి ఎస్.టి.మోర్చా అధ్యక్షులుగా డాక్టర్. కళ్యాణ్ నాయక్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో చింతపల్లి బిజెపి నాయకులు పాల్గొని వారిని కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియ జేసారు. బిజెపి మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్, కుర్మపల్లి ఎంపీటీసీ ఎగిరిషెట్టి అనిత, పోలపల్లి రాంనగర్ మాజీ సర్పంచ్ కాసోజి బ్రహ్మచారి, సందుపట్ల రాజేశ్ సాగర్, జంగయ్య, సుమన్ నాయక్, గొడ్డటి మధు, బజారు మహేష్, గోవిందరాజు, లక్ష్మణ్ సాగర్, మహేందర్ పాల్గొన్నారు.

### దక్షణ భారత దేశ వైజ్ఞానిక ప్రదర్శనలో

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థికి మూడవ స్థానం

చింతపల్లి, మేజర్‌న్యూస్ : దక్షిణ భారతదేశ స్థాయిలో జరిగిన వైజ్ఞానిక ప్రదర్శనలో తెలంగాణ రాష్ట్రం నుంచి మూడవ స్థానాన్ని పొందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకటేశ్వర నగర్, చింతపల్లి మండలం గొడకొండ్ల గ్రామానికి చెందినకి చెందిన బాలుడు తోలు అజయ్ తండ్రి చంద్రయ్య, తల్లి చిట్టెమ్మ వీరి యొక్క




కుమారుడు తోలు అజయ్ బస్సులోనికి మెట్లు ఎక్కకుండా సులువుగా ప్రవేశించే విధంగా పాస్కల్ పాడ్ అనే ఒక పరికరాన్ని తయారు చేసినాడు. ఈ పరికరము గర్భిణీ స్త్రీలు, వికలాంగులు, వృద్ధులు, కాళ్ల నొప్పులు కలవారు మెట్లు ఎక్కకుండానే బస్సులోకి సులువుగా వెళ్లేలా చేస్తుంది. ఇది పాస్కల్ సూత్రాన్ని అనుసరించి నడుస్తుంది. ఈ యొక్క పరికరము రాష్ట్రస్థాయి నుంచి దక్షిణ భారతదేశానికి ఎంపికై అక్కడ నుండి జాతీయస్థాయిలో ఢిల్లీలో జరిగే వైజ్ఞానిక ప్రదర్శనకి దరఖాస్తు చేసుకోవడానికి ఎన్నికయింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయురాలు విద్యా మేడం ప్రోత్సాహంతో నాకు ఈ ఆలోచన వచ్చిందని తోలు అజయ్ చెప్పాడు. ఈ విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్. అడపాల వాణి, జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాల అధ్యాపకులు అభినందించారు.

# ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

### ముత్తుకు కృతజ్ఞతలు తెలిపిన రేణుక కుటుంబ సభ్యులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : లోయపల్లి గ్రామం, మంచాల మండలానికి చెందిన అయితపాక రేణుక చిన్న తనంలోనే తల్లి తండ్రులను కోల్పోయింది. తొడ పుట్టిన వారు ఎవరూ లేకపోవటంతో, అమ్మమ్మ గ్రామం అయిన వట్టిపల్లిలో పెరిగి పెద్దయ్యింది. వృద్యాపంలో ఉన్న అమ్మమ్మ, తాత కూడా తనకు పెండ్లి చేసిన కొద్ది రోజులకే చనిపోయారు. రేణుక ప్రస్తుతం 6 నెలల గర్భవతి. తేది 17 జనవరి 2024 రోజున భర్త కూడా గుండెపోటుతో మరణించాడు. చిన్న వయసులోనే రేణుక ఎవ్వరూ లేని అనాధగా మిగిలిపోయింది. సహచరుల ద్వారా ఇట్టి విషయం తెలుసుకున్న శ్రీ పగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్ ఛైర్మన్ పగడాల. ముత్తు రేణుకకు అండగా నిలిచారు. రేణుకతో మాట్లాడి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. గర్భవతిగా ఉన్న రేణుకకు వైద్య ఖర్చుల నిమిత్తం 10 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందించారు. ముత్తు చేసిన సేవకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ ఛైర్మన్ మాద్గుల .శిరీష, కోశాధికారి పగడాల కళ్యాణ్, ఫౌండేషన్ మెంబర్ మొగిలి కిషన్, పందుల. శ్రీను, బాబు, ఇరుగంటి అభిలాష్ తదితరులు ఉన్నారు.

# రాంరెడ్డి చికెన్ మార్కెట్‌ను ప్రారంభించిన ఎంపీపీ



చింతపల్లి, మేజర్ న్యూస్ : చింతపల్లి మండలం మాల్ వెంకటేశ్వర్‌నగర్‌లోని రాంరెడ్డి చికెన్ మార్కెట్‌ను ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ ప్రారంభించారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాం రెడ్డి చికెన్ సెంటర్ నిర్వాహకులు డి.కుమార్, వెంకటేష్, రమేష్, ఏ.గోపాల్, డాక్టర్ విజయ్, మల్లోజు జగన్, బి.నిరంజన్, రాజు యాదవ్, శ్రీరాములు వివిధ పార్టీల నాయకులు, బంధువులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



చింతపల్లి, మేజర్‌న్యూస్ : పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేయడం జరిగింది. పిఆర్ఆర్ ఫౌండేషన్ సోషల్ సర్వీస్ వారి ఆధ్వర్యంలో పదవ తరగతి పరీక్షల కోసం స్టడీ మెటీరియల్ శుక్రవారం గోడుకొండ్ల వీటి నగర్ జిల్లా పరిషత్ పాఠశాల,, గడియ గౌరారం ,చింతపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు మెటీరియల్ అందించడం జరిగింది.ఈ సందర్భంగా చింతపల్లి మండలం ఎంపీపీ .కొండూరు.భవాని పవన్ కుమార్ ,మాజీ సర్పంచ్ శ్రీదేవి శ్రీనివాస్ మాట్లాడుతూ పి ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతి సంవత్సరం పాఠశాల విద్యార్థుల కోసం సులువైన పద్ధతిలో పాస్ కావడానికి మెటీరియల్ అందించి వారిని ప్రోత్సహించడం చాలా సంతోషం అన్నారు .ఈ రోజుల్లో ఇలా విద్యాభివృద్ధికి ప్రోత్సానందించాలని ఆలోచించేవారు తక్కువగా ఉంటారని వారు అన్నారు. భవిష్యత్తులో విద్యార్థుల అవసరాల కోసం పి ఆర్ ఆర్ ఫౌండేషన్ నిర్వహించే కార్యక్రమాల్లో మా భాగస్వామ్యం పూర్తిగా ఉంటుందని వారు అన్నారు .పాండురంగారావు విద్యార్థుల కోసం ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్.వాణి, ఉపాధ్యాయులు వొలి సుధీర్, అన్వర్, మూర్తి, శశికళ, కవిత, భాగ్య లక్ష్మి, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రైఉన్నిసా బేగం, సురేష్, చేల్లం శివ, శ్రీకాంత్, శంషు గోపాల్ తదితరులు పాల్గొన్నారు

### ప్రభుత్వ పాఠశాలలో

# డెస్క్ బెంచీలను బహుకరించిన పాక భాను ప్రకాష్ యాదవ్



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని కనుముక్కల గ్రామానికి చెందిన పాక భాను ప్రకాష్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో రూ.20,000 లు ఖర్చు చేసి పిల్లలకి డెస్క్ బెంచులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాక చంద్రయ్య యాదవ్, పాక మల్లేష్ యాదవ్, కోట అంజిరెడ్డి, పాక వెంకటేష్ యాదవ్, పాక ఐలయ్య యాదవ్, కోట రాంచెంద్ర రెడ్డి, పాక నరసింహ్మా యాదవ్, పాక సాయి కిరణ్ యాదవ్, పాక రమేష్ యాదవ్, పాక కృష్ణ యాదవ్, కొమ్ము సాయి, కటుక్యూరి రంజిత్ గౌడ్, మంచాల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి కొండపై బస్టాండ్ ఎదురుగా మలమూత్రశాల నిర్మాణం

(మొదటిపేజీ తరువాయి)

ఈమాత్రం అలోచన లెకుండా బస్టాండ్ నడిబొడ్డున టాయిలెట్స్ నిర్మించడం మన ఇంజనీరింగ్ సిబ్బంది తెలివితేటలకు నిదర్శనంగా ఎద్దేవా చేస్తున్నారు స్థానికులు. టాయిలెట్స్ నిర్మించే ప్రదేశానికి సమీపంలో ఆంజనేయ స్వామి వారి ఆలయం ఉందని గమనించకుండా మలమూత్రశాల ఎర్పాటు చేయడం సరైంది కాదు అని భక్తులు కోరుకుంటున్నారు. ఆ ప్రదేశంలో స్వామి వారికి సమర్పించే కొబ్బరి కాయలు కొట్టే కేంద్ర ఏర్పాటు చేయాలని భక్తుల సలహా. ఈ విధంగా యాదాద్రి కొండకు చేరుకున్న భక్తులు ముందుగా స్వామి వారికి కొబ్బరికాయలు కొట్టి అనంతరం ధర్మ దర్శనం క్యూ లైన్లలో స్వామి వారిని దర్శించుకొని వచ్చేలా ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు. యాదాద్రి ఆలయానికి ఎందరో ప్రముఖులు, టెక్నికల్ కమిటీ, సివిల్ ఇంజనీరింగ్ అధికారులు విచ్చేసి నిర్మాణ పనులు పరిశీలించి పూర్తి చేశారు. కాని కొండపై మలమూత్రశాల (టాయిలెట్స్) ఎక్కడ నిర్మించాలనే ఆలోచన లేకుండా వ్యవహరిస్తున్న తీరుపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒక కింది స్థాయి ఉద్యోగికి స్పష్టంగా తెలుస్తున్న విషయం సివిల్ ఇంజనీరింగ్ అధికారులకు తెలియకపోవడం గమనార్హం. ఇలాంటి ఇంజనీరింగ్ అధికారులను తొలగించి సివిల్ విభాగంపై అవగాహన ఉన్న అధికారులను నియమించడం మంచిదంటు ప్రభుత్వానికి వినిపిస్తున్నారు స్థానిక భక్త జనులు.

## ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ

# ఐక్య కార్యచరణ రాష్ట్ర అధ్యక్షుడిగా రుద్రాక్ష నరసింహ



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ హైదరాబాదులోని పెద్ద అంబర్పేట రాష్ట్ర కార్యాలయంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క ముఖ్య నాయకుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడిగా రుద్రాక్షి నరసింహ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జన్నపాల రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాతబోయిన వెంకటయ్య, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మెగావత్ కొండా నాయక్, రాష్ట్ర మెంబర్లుగా షేక్ యాదుల్లాలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్ర కార్యవర్గం ఎన్నుకున్న సందర్భంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ లీగల్ అడ్వైజర్‌గా తెలంగాణ హైకోర్టు బార్ కౌన్సిల్ మెంబర్ తెలంగాణ హైకోర్టు గవర్నమెంట్ ప్లీడర్ చలకాని వెంకట్ యాదవ్‌ను హైకోర్టులో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షుడు రుద్రాక్ష నరసింహ మాట్లాడుతూ నాకు ఈ రాష్ట్ర అధ్యక్ష పదవికి సహకరించిన చలకాని వెంకట్ యాదవ్‌కి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సభ్యులందరికీ నా యొక్క కృతజ్ఞతలు స్వాతంత్ర్యం వచ్చిన నాటినుండి ఇప్పటివరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు పూర్తిగా అన్యాయం జరుగుతుంది మనలో మనకు ఐకమత్యం లేక 90 శాతం ఓట్లు ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు చెందిన వారివి 10% ఓట్లు ఇతర కులాలకు చెందినవి 10% ఓట్లు ఉన్న కులాలదే రాజ్యాధికారం ఉంటుంది మన యొక్క ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల జాతులు రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా పనిచేయాలని పిలుపునివ్వడం జరిగింది. 11.2.2024 నల్లగొండ జిల్లా కేంద్రంలో నల్లగొండ జిల్లా కమిటీ ఏర్పాటు చేయబడుతుంది నల్లగొండ జిల్లాలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ముఖ్య నాయకులు, రాష్ట్ర నాయకులు అందరూ హాజరుకావాలని ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథులుగా హైకోర్టు బార్ కౌన్సిల్ మెంబర్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ రాష్ట్ర లీగల్ అడ్వైజర్ చలకాని వెంకట్ యాదవ్, హాజరవుతున్నారు.

# గంగపుత్ర బెస్త సంఘాలు ఏకం కావాలి

## తెలంగాణ బెస్త సేవా సంఘం 17వ వార్షికోత్సవ సభలో అంబటి వెంకన్న

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : 2007లో స్థాపించినటువంటి తెలంగాణ బెస్త సేవా సంఘం 17వ వార్షికోత్సవ సభకు ఆ సంఘం వ్యవస్థాపకులు అంబటి వెంకన్న ముఖ్యఅతిథిగా పాల్గొన్నరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా ఉన్న గంగపుత్ర బెస్త సంఘాలు ఏకతాటి మీదికి రావాల్సిన అవసరం ఉన్నదని బెస్తల హక్కుల పరిరక్షణ కోసం కలిసికట్టుగా ఉద్యమించాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. సంఘం స్థాపించిన నాటి నుంచి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేయడంతో పాటు సంఘం చైతన్యం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. జిల్లాలో 260 కిలోమీటర్ల సుదీర్ఘ పాదయాత్రను చేసి ఆనాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డికి సమస్యలతో కూడిన అతిపెద్ద వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందని, ఆ తర్వాత తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్‌ని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగిందని అన్నారు. తెలంగాణ నిండు అసెంబ్లీ




సాక్షిగా చెరువుకుంటల మీద బెస్తలకే తొలి ప్రాధాన్యత అని ప్రకటించిన సందర్భం కూడా ఉన్నదని అయితే సంఘాలలో ఐక్యత లేకపోవడం మూలంగానే బెస్తలు వాళ్ళ హక్కుల్ని రాబట్టుకునే అవకాశం లేకుండా పోతున్నదని పాలనలో భాగస్వామ్యం అందకుండా పోతుందని ఆయన తన ఆవేదనని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ బెస్త సేవా సంఘం వివిధ కార్యక్రమాలలో చురుకైన పాత్రను పోషించి సంఘం బాధ్యులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా జిల్లా అధ్యక్షులుగా పనిచేసిన సింగం సైదులు అకస్మాత్తుగా చనిపోయిన సంఘటనను గుర్తుచేసుకొని ఆయనకు నివాళులు అర్పించినారు. అనంతరం తెలంగాణ బెస్త సేవా సంఘం నల్లగొండ జిల్లా నూతన కన్వీనర్ గా అంబటి మురళీధర్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నల్లగొండ పట్టణంలోని పానగల్లు రోడ్డులో గల శ్రీనగర్ కాలనీ గంగపుత్ర సంఘంలో ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో సింగం వెంకటేశం, మంగలి పెళ్లి రామకృష్ణ, అంబటి మురళీధర్, గుడబోయిన యాదగిరి తదితరులు ఉన్నారు.

# ఘనంగా బుర్రి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : బుర్రి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి కార్యాలయంలో మున్సిపల్ కౌన్సెలర్స్ సమక్షంలో బొకేలు శాలువా లతో ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ అబ్బగోని రమేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, జడ్పీటీసీ వంగురి లక్ష్మయ్య, రమేష్, కౌన్సెలర్స్ సమి, జులకంటి శ్రీనివాస్, ఎడ్ల శ్రీను, గోగుల శ్రీను, ఆంగోటు ప్రదీప్‌నాయక్ పాల్గొన్నారు.

# భగత్ యూత్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత




నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామానికి చెందిన దూదిగాం లింగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు శుక్రవారం భగత్ యూత్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయంగా 6500 రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో పేదవారికి ఆపద సమయంలో తమ వంతు సహకారం అందించడం ద్వారా వారికి చేయూతనిచ్చినట్లు అవుతుందని ఇలాంటి పనులు చేయడం ద్వారా మాకు సంతృప్తి కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు పవన్ రెడ్డి, విజయ్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, సతీష్, సదానంద చారి, వెంకటేష్, మహేష్,కృష్ణ, సందీప్ తదితరులు ఉన్నారు.

# మండల ప్రత్యేక అధికారులుగా బాధ్యతల స్వీకరణ

నూతనకల్, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో సర్పంచుల పదవీకాలం ముగియడంతో గ్రామాల సౌలభ్యం కొరకు గ్రామ బాధ్యతలను నిర్వర్తించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. అందులో భాగంగానే మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలకు అధికారులుగా మిర్యాల, లింగంపల్లి



గ్రామాలకు ఎంపీడీవో ఇందిరా,తాళ్ల సింగారం,సోమ్లా తండా తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎర్ర పహాడ్ దిర్శనపల్లి ఎం పి ఓ శశికళ,నూతనకల్ ఏవో మురళి బాబు, చిల్పకుంట్ల,యడవల్లి ఏఈ గుండురావు, మాచినపల్లి,అలుగునూరు ఎంఈఓ రాములు నాయక్, కొత్త తండా డి టి శ్రీధర్ నాయక్ ,టీక్యా తండా మండల పశు వైద్యాధికారి రవికుమార్,బిక్కుమల్ల ఏఈ లావణ్య, బక్క హెమ్లా తండా ఏఈ అశోక్,వెంకేపల్లి గ్రామానికి సూపరిండెంట్ రామకృష్ణ లు ప్రత్యేక అధికారులుగా నియమితులయ్యారు.కాగా శుక్రవారం నియమితులైన అధికారులు ఆయా గ్రామాలలో నీ గ్రామపంచాయతీలలో బాధ్యతలను స్వీకరించారు.గ్రామాలలోని ప్రజలు ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే గ్రామాలకు నియమితులైన ప్రత్యేక అధికారులను సంప్రదించినట్లయితే మీ సమస్యలు పరిష్కారం అవుతాయనీ, గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించేంతవరకు గ్రామాల పూర్తి బాధ్యత ప్రత్యేక అధికారులదేనని ప్రభుత్వం ప్రకటించినట్లు వారు తెలిపారు.

# విద్యార్థుల రాగి జావా కొరకై స్టీల్ గ్లాసుల పంపిణి



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని పెదనెమిల ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థి సామ రాజశేఖర్ రెడ్డి, వారి సోదరుడు రాకేష్ రెడ్డి లు వారి తండ్రి మల్లారెడ్డి జ్ఞాపకార్థం ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందించే రాగి జావ త్రాగుటకు విద్యార్థులందరికీ సుమారు 120 స్టీల్ గ్లాసులను శుక్రవారం పంపిణీ చేసినట్లు ప్రధానోపాధ్యాయులు డి శివయ్య తెలిపారు. ఈ సందర్భంగా దాతలను ప్రధానోపాధ్యాయులు శివయ్య,మాజీ ఉప సర్పంచ్ మధు, ఉపాధ్యాయులు హరికృష్ణ చారి, ఉమారాణి, కవిత, ఉప్పయ్య నాయక్, వెంకయ్య, పద్మావతి, మంజుల, శ్రీదేవి, పూర్వ విద్యార్థులు మధు, మహేష్,రాము తదితరులు అభినందించారు. పాఠశాల పూర్వ విద్యార్థులు దాతలుగా మారి గ్లాసులు పంపిణీ చేయటం పట్ల విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే సామేల్



నూతనకల్, మేజర్ న్యూస్ : మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు ఇమ్మారెడ్డి చోక్కమ్మ, ఇరుగు హుస్సేన్ లతోపాటు మండల పరిధి లోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన బాణాల చంద్రమ్మ, బిక్కి పద్మ, ఉప్పునూతల వెంకన్నలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామేల్ మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం మృతుల చిత్రపటాలకి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డి,నాయకులు కట్ట మల్లారెడ్డి, తీగల గిరిధర్ రెడ్డి, కళ్లెం కృష్ణారెడ్డి, పసుల అశోక్ యాదవ్, చురకంటి చంద్రారెడ్డి, పన్నాల మల్లారెడ్డి, బాణాల సుదర్శన్ రెడ్డి, బత్తుల నాగమల్లు, బాణాల మల్లారెడ్డి కూసు వెంకన్న, పెద్దింటి మోహన్ రెడ్డి, బొడ్డుపల్లి అంజయ్య, పచ్చిపాల వెంకన్న, పాల్వాయి నాగరాజు, బత్తుల వెంకట్ నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో

## త్వరలో డిజిటల్ క్లాస్ రూమ్స్ ప్రారంబం

### - కుంభం కీర్తిరెడ్డి



బీబీనగర్, మేజర్‌న్యూస్ః మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి కుమార్తె కీర్తి రెడ్డి ఆద్వర్యంలో త్వరలో ప్రారంబించబోతున్న ట్రస్ట్ ఆద్వర్యంలో డీజీటల్ క్లాస్ రూమ్స్ సీడ్స్ ఇంపాక్ట్ ఆర్గనైజేషన్ తరుపున డెమోను శ్రుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కీర్తి రెడ్డి పాఠశాలలోని విద్యార్థులతో కలసి ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారికి ఫౌండేషన్ ద్వార ఎలా అందించవచ్చునో, సీడ్స్ ఇంపాక్ట్ వాళ్ళతో పరస్పర చర్చలు జరిపి వాటిని స్వయంగా పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పిల్లలతో కలసి డీజీటల్ క్లాస్ రూమ్స్‌లో బెమో కార్యక్రమములో పాల్గొని అది పిల్లలకు ఎలా వినియోగించుకోవాలి,ఎలా ఉపయోగపడుతుంది. వివిధ అంశాల పైన పిల్లలకు అవగాహన కల్పించడం జరిగింది.

## కలెక్టరేట్‌లో ఏ.టి.ఎం ప్రారంభం

### ఎస్.బి.ఐ ద్వారా మెరుగైన సేవలందించాలి

### జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్





చివ్వెంల, మేజర్‌న్యూస్ ః ఎస్.బి.ఐ ద్వారా ఏర్పాటు చేసిన ఏ.టి.ఎం ద్వారా ఉద్యోగులకు, కలెక్టరేట్ కి వచ్చే ప్రజలకు మెరుగైన సేవలందించాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని జి 2 రూంలో ఏర్పాటు చేసిన ఎస్.బి.ఐ, ఎ.టి.ఎంను ఏ.జి.ఎం జ్యోతి లక్ష్మితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అడిగిన వెంటనే ఏటిఎం ఏర్పాటు చేసినందుకు ఆర్ఎంకు బ్యాంకు సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన ఏటిఎం ద్వారా కలెక్టరేట్‌లో పనిచేసే ఉద్యోగులు అలాగే వివిధ పనులపై వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. అలాగే త్వరలో ఎస్బిఐ కలెక్టరేట్ బ్రాంచ్ ని కూడా త్వరలో ప్రారంబించనున్నారని కలెక్టర్ అన్నారు. కలెక్టరేట్లోనే వివిధ శాఖల సిబ్బందికి కలెక్టరేట్ సందర్శకులకు ఏటిఎం చాలా ఉపయోగకరంగా ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌డిఎం బాపూజీ, జిల్లా అధికారులు, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైవిరెడ్డి 7వ వర్ధంతి

కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : కెఆర్ఆర్ కళాశాల రిటైర్డ్ ప్రధానాచార్యులు వైవిరెడ్డి 7వ వర్ధంతిని శ్రీ సాయి వికాస్ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఎం ఎస్ విద్యా సంస్థల చైర్మన్ పందిరి నాగిరెడ్డి, సీఈఓ ఎస్ ఎస్ రావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ వి నాగేశ్వరరావు, అధ్యాపకులు ప్రసాద్, శ్రీనివాస్, గంగాధర్, గోపి, సీతారామయ్య పాల్గొన్నారు.



## ఆండాళ్ అమ్మవారి ఊంజల్ సేవా ఉత్సవం



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రంలో యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం శుక్రవారం ఆలయంలో నిత్య పూజలతో పాటు సాంప్రదాయ పర్వాలు నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభులకు ఆస్థాన పరంగా పూజించిన తదుపరి సాయంత్రం వేళ ఆండాళ్ అమ్మవారి ప్రత్యేక అలంకరణలతో తీర్చిదిద్ది ఉంజల్ సేవా ఉత్సవాన్ని చేపట్టారు. ముత్యాల పల్లకి పై అలంకృత అయిన అమ్మవారిని ఆరాధిస్తూ పూజారులు హారతి నివేదించారు. ఆస్థాన విద్వాంసులు సన్నాయి రాగాలు డోలు వాయిద్యాలు మేళతాళాల తో సంకీర్తనలు పలికించి అమ్మవారికి నివేదన సమర్పించారు. ప్రధాన ఆలయంలో శుక్రవారం పురస్కరించుకొని ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవ మహోత్సవం ఆలయ అర్చకులు నిర్వహించారు.

## బాధితురాలుని పరామర్శించిన ఎమ్మెల్యే కుంభం



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని పిల్లాయిపల్లి గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాస్ భార్య తోట రాణి అనారోగ్యంతో సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతుండడంతో శుక్రవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆమెను ఆసుపత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.

## సూర్య దినపత్రిక క్యాలెండర్ డైరీ ఆవిష్కరించిన తాహసిల్దార్

వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం సూర్య దినపత్రిక క్యాలెండర్ డైరీని స్థానిక తాహసిల్దార్ పి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సూర్య దినపత్రిక ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ వార్తలు సేకరించి ప్రజలకు తెలియజేస్తూ ముందుకు పోతున్న సూర్య దినపత్రికకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ నాయకులు మహమ్మద్ అబ్దుల్ రావుఫ్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ గౌడ్, సూర్య దినపత్రిక రిపోర్టర్ నాగెల్లి వలి తదితరులు పాల్గొన్నారు.



## గుండ్రంపల్లి గ్రామ ప్రత్యేక అధికారిగా దశరథ నాయక్ బాధ్యతలు



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలం గుండ్రంపల్లి గ్రామంలో సర్పంచ్ పదవీ కాలము పూర్తి అయిన సందర్భంగా ప్రత్యేక అధికారిగా శుక్రవారం నాడు చిట్యాల మండల తహసీల్దార్ దశరథ నాయక్ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి సమస్య ఉన్న ప్రభుత్వ ఆదేశాల అనుసారం సమస్యలను పరిష్కరిస్తామని ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి పథకం లబ్ధిదారునికి అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## అవినీతిలో కంప్యూటర్ ఆపరేటర్లు రాజ్యామేలుతున్నారు

### ★ ఎంపీడీవో కార్యలయంలోకి ప్రజలు పోవాలంటే గుబులు చేందుతున్నారు.

### ★ సమస్యలకు పోతే సమస్యకు గిట్టుబాటు...విధించాలి

### ★ అవినీతి ఆధికారుల వల్ల జనాలంతా విసిగిపోతున్నారు

### ★ అడిగేవారు లేక అధికారుల దౌర్జన్యమా..?

### ప్రశ్నగా మారిన సంస్దానం

సంస్దాన్ నారాయణపురం మేజర్‌న్యూస్ఃప్రభుత్వ కార్యలయాలకు ప్రజలు పోవాలంటే దడుసుకుంటప్న వైనం యాదాద్రిభువనగిరి జిల్లా సంస్దాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యలయం.అక్కడ పనిచేస్తున్న కంప్యూటర్ అపరేటర్లు అవినీతిలో రాజ్యమేళ్ళుతున్నారు.సమస్యల పరిష్కారం కోసం అటుగా పోవాలంటే అధికారులు సమస్యలు చెప్పుకునే ప్రజలపై దురుసుగా ప్రవర్తించడం పరిపాటిగా మారినది.సమస్యలు పరిష్కారం కావాలంటే ప్రజలు అధికారులకు చేతిలో పైసలు తడపనిదే పని జరగడంలేదు అని ప్రజలు వాపోతున్నారు.ఏ చిన్న పని మీద పోయిన రూ॥100 నుండి రూ॥1000 లు కావాలని డిమాండ్.ప్రజలు ముఖ్యమంగా బర్త్ సర్టిఫికేట్,ఇంటి నిర్మాణం కోసం పరిమిషన్,ముటేషన్‌లు,గ్రామ పంచాతీ కార్యదర్శులు ఎంపీడీవో కార్యలయంలోని కంప్యూటర్ ఆపరేటర్ల దగ్గరకు పోమంటే ,కంప్యూటర్ ఆపరేటర్లు ఇదే అదునుగా ప్రజల నుండి ముక్కుపిండి అందినకాడికి దోచుకోవడం లేదంటే ముడుపులు ఇవ్వని వానిరి కార్యలయం చూట్టు తిప్పుకోవడం జరుగుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇదే అదునుగా ఎంపిడివో కార్యలయం ముందు ఉన్న మీసేవ సేంటర్ల వారితో కుమ్మకై ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.మండల పరిషత్ అభివృద్ది కార్యలయంలో మండల అబివృద్దికి సహకరించేది పోయి ప్రభుత్వ అధికారులు ప్రజల పట్ల వ్యవహరిస్తున్న తీరుతో త్రీవ ఇబ్బందులు పడుతున్నామని,ఇలాంటి పనులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ,ప్రజలకు ఎలాంటి సమస్యలు రాకుండ అధికారులు చూడాలని కోరారు.

